# దైవోపహతుడు

శ్రీయని వెన్నెల హాయిని గొల్పుతూ వుంది. మల్లెపూవులాంటి పాన్పుమీద శ్రీకాంతుడిలా శయనించి వున్నాడు — కాంతారావు, తాలూకాఫీసులో గుమస్తా. తెల్లవారుఝాము 3 గంటలు అయింది టయిము. చంద్రుడు పడమటదిశకు వోరగా జారిపోతూ లేకిరణాంతో కాంతారావు నిద్రని తనిఖీ చేస్తూవున్నాడు. వాస్తవానికి తెల్లవారితే యీ పరగణాలలో వుద్దండుడుగా పరిగణింపబడే గండభేరుండంలాంటి కలక్టరు ఆఫీసు తనిఖీ చేసేరోజు. అవవలసిన పరీక్షలన్నీ అయినవనిపించుకొని ప్రమోషనుకై ఎదురుచూస్తున్న వ్యక్తి కాంతారావు. ఈ రెండుగోజులూ వళ్లు విరిచి పని చేస్తే ఆ అదృష్టం అందుబాటు కావచ్చు. అదృష్టం చెప్పి రాదు. కాని అవకాశం వుపయోగించుకుంటే అదృష్టంగురించి పిదప ఆలోచించుకోవచ్చునన్నది కాంతారావు తత్వం. తనకు యీలోగా కొత్తగా పుట్టుకు వచ్చే తెలివితేటలు యేవీ లేవు. ఉన్న తెలివి పోయేదికాదు. అయినా తాను మరు నాడు గెలుపొందటం పరిసరపరిస్థితులపై ఆధారపడి వుంటుంది.

అందువల్ల రాత్రి పడుకునేముందే నిజ భార్య కనకమ్మతో ఆమె తెల్లవారకముందే లేచి చేయవలసిన పనులు జాబితా వరుస తప్పటమే కాకుండా తను 8 గంటలు దాటే లోపే ఆఫీసుకు చేరుకోవటంలో గల మాహాత్మ్యంగురించి స్పష్టంగా చెప్పేసి అన్నాడు.

“ఆరింటికల్లా స్నానం కావాలి. ఆపైన 7 గంటలకల్లా కాఫీ టిఫెను అవుతేగాని ఆఫీసుకు టయిములోపల చేరుకోలేను. కాస్త వుప్మా చేస్తివా చాలు” అని గట్టి సూచనలు యిచ్చాడు. ఇందులో విడ్డూరం ఏవుందీ — కాంతారావుది బొత్తిగా నియమనిబంధనలకు లోబడి గోడగడియారంవలె సాగిపోతున్న జీవితం. మామూలుగా అతను పదకొండు గంటలకు రెండుమూడు నిముషాలు ముందుగానే ఆఫీసుకు చేరుకుంటాడు. ఎలవెన్సుబిల్లు దగ్గిర్నుంచీ ఆన్యుయల్ రిపోర్టులదాకా సర్వమూ తన ప్రజ్ఞవల్లే అవుతున్నాయని అనుకుంటూవుంటాడు కాంతారావు... అనుకోవటమే కాక వీలయినంతమందితో అతను ముందు యీ విషయం ప్రస్తావించి గాని మరొకటి మాట్లాడడు. ఇంతకీ ఇంతటి ముఖ్యమైన రోజున కార్యక్రమం సక్రమంగా కొనసాగటంపైనే కాక, తృప్తిగా ప్రారంభం అవటంపయిన కూడా ఆధారపడి

## గొల్లపూడి కేశవరావు

వుంటుంది గనకనే కాంతారావు ఆరోజు వేడినీళ్ల స్నానంతోనూ వేడి వుప్మా కాఫీలతోనూ మొదలుపెట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకువద్దామని అనుకున్నాడు. దీనికి వినాయకుడి విఘ్నం ఎక్కడ కలిగిందంటే అతని కాంతామణి భర్తకు “యిడ్లీ” అంటే యిష్టంగదా అనే సదుద్దేశంతో మినపపప్పు నానబోసి అట్టెపెట్టింది. మరిన్నూ వుప్మా చెయ్యమన్న భర్తకు యిష్టమైన యిడ్లెన్ను పెడితే ఆయన ఇంకా ఎంతగా సంతోషిస్తాడో, సదరు యిడ్లీ ఆరగించి ఫలహారంచేసే సమయంలోనే చూడవచ్చుగదా అని ఆమె ఏతద్విషయాన్ని అతి గోప్యంగా వుంచింది.

ఆరీతిగా కాంతారావు క్షీరసాగరంలా వెన్నెల విరగబడిపోతూ వుండగా శయ్యపై నిద్రపోతూవున్న సమయంలో కనకం కేకేసింది —

“ఏవండోయ్... మిమ్మల్నే” అని.

కాంతారావు కదలలేదు.

“మిమ్మల్నే... లేవండీ” స్థాయి కొంచెం హెచ్చించింది కనకం.

కాంతారావు ఒత్తిగిలి పడుకున్నాడు.

“అబ్బ లేవండీ...ఛంపకా.”

తారకస్థాయిలోకి గొంతు పోవటమే కాక సమయానికి తగ్గ చిరాకూ విసుపూ స్పష్టంగా ఆ గొంతులో స్ఫురించాయి.

కాంతారావు కదలకుండానే “ఊఁ” అని మటుకు అన్నాడు కళ్లు తెరవకుండానే.

“ఆ దక్షాన వున్న కోడి యిలా పారేయ్యండీ” అన్నది కనకం. ఈ మాటలు తారకమంత్రంలా పనిచేశాయి. కాంతారావుకు గల బద్ధకమూ, నిద్దరపోవాలనే కోరికా, చీల్చుకొని అతని చెవిని దూరాయి. కాంతారావు యీమారు పూరాగా కళ్లు తెరవటమే కాకుండా పక్కమీద లేచి కూర్చుని తిన్నగా కనకమ్మవంక చూశాడు.

పటిమంచానికి పది అడుగులదూరంలో గోడవానుకొని నిలబడివుంది కనకం. కాంతారావు మనస్సు శతధా శకలమైంది. అతగాడి ప్రాణం వుసూరుమన్నది. అతను గతరాత్రి కట్టుకున్న గాలి మేడలు సర్వస్వమూ కూలిపోయాయి. ఆడబ్రతుకుమీద తిరిగి రోత కలిగింది.

“నీకున్న తెలివితే యిది ఇదుగో ప్రాణం పోతోందిఅంటే అదుగో వెలపటవున్నానూ అంటావు! వెధవబతుకు వెధవబతుకని” ఈ విధమైన నిందమోపి కాంతారావు మనస్సు కష్టపెట్టుకున్నాడు. కాంతరావు అప్పటికే క్రిమినలు కేషు ప్రాక్టీసు చేసినప్పటికీ కనకంకు యీ మెన్సస్‌లో మెచ్యూరిటీ లేదని తోచలేదు. అవును ఎల్లా తోస్తుంది. తండ్రి తడివమునీ, ఓపంచె పచ్చమునీ, యినస్పెక్షనీ లేకుండా వేళకి వెలుపల వుంటుంది కనకం. ఒకసారయితే పొరపాటు అనుకోవచ్చుగాని నిత్యసత్యమైన యీ విషయం కాదనుకోవటానికికూడా వీలుగాకుండా పోతూవుండె మరి. అయినా యిప్పుడు చూపెరాదూ ... అయిదురోజులు ముందుగానే యీ అఘాయిత్యం...యిహ ఏమనుకుని ప్రయోజనమేమిటి. ఎందుకు కనకం బాధ్యురాలు కాకపోవచ్చు కాని తనకు అపచారం జరిగినవ్యక్తి ఆపరిస్థితుల్లో యితరులు తనమీద ద్వేషంతో వ్యవహరిస్తూన్నారని అనుమానించటం సహజం. కాంతారావు చదువుకున్నవాడు ... విజ్ఞుడు. కాబట్టి వెంటనే సర్దుకుని అన్నాడు......

“టయిము ఎంత అయిందో చూడు.”

కనకం సావిట్లోకి మెడచాచి అన్నది.

“మూడుగంటలు పైన...పది నిముషాలు”

“అయితే నిన్నటిలోనే వెళ్లు” అన్నాడు కాంతారావు అనుమానిస్తూ.

కనకం యీనాటి విరగబడే నాగరికతగల



# కొత్త సీరియల్

# "దావాగ్ని"

## రచయిత: జి. సి. రామకృష్ణ

కొత్త పరిస్థితులను సమన్వయించుకోలేక, రాజకీయాలవల్ల లభించిన నూతన చైతన్యాన్ని సక్రమమైన మార్గంలో వినియోగించుకోలేక, గాంధీ మహాత్ముడు బోధించిన కనీస మానవ ధర్మాలను కార్యరూపంలో సాధించడానికై సతమతమవుతున్న పల్లె ప్రాంతాల నేటి ప్రజల జీవనానికి ప్రతిబింబం ఈ నవల. 31-8-1955 తేదీ మొదలు ఆంధ్రవారపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడనున్న ఈ చిన్న నవలను ఆంధ్ర పాఠకలోకం ఆదరిస్తుందని మా విశ్వాసం.

—సంపాదకుడు

మనిషి కాదు. ఆమెగారి తాతగారు గొప్ప ఆహితాగ్నిపరుడు. తండ్రి రెండుపూటలా సంధ్యావందనం పూర్తిచేసుకొని గాని అన్నం ముట్టడు. తల్లి మహాలక్ష్మి కాసంత కుంకం పెట్టుకొని తులసిపూజ చెయ్యందే పచ్చి మంచినీళ్ళన్నా పుచ్చుకోని యిల్లాలు. అటువంటి అగ్నిలాంటి సంసారంలో మేలిమికనకంగా యీ కనకం అగ్నిపరీక్షలో కడతేరి యీనాటికీ నాగరికుడైన కాంతారావును చేపట్టింది.

"అదేం... మూడుగంటలు దాటితే నిన్నటిలోనే లెక్క అంటారేమిటి" అంటూ కనకం గడ్డాన చెయ్యిఆన్చి ఆవులిస్తూ ఆశ్చర్యపోయింది

"అవును నిన్నటిలోనే జమ" అన్నాడు బి. కాం. పాసయిన కాంతారావు.

"కానేకాదు. పన్నెండు దాటితే రేపులోనే లెక్క" సవాయించింది కనకం.

"నీ తెలివి తెల్లారినట్టే వుంది. తెల్లారితే గాని రేపులోకి రాదు."

"మరయితే మూడుగంటలబండీకి వెళ్ళవలసినప్పుడెల్లా మొహం కడుక్కు నిద్రలేస్తా రెందుకని మీరు?" అని ప్రశ్నించింది వెర్రిబాగుల కనకం. కాంతారావు క్షణం ఆలోచించి అన్నాడు

"దానికేమీ రైల్వేలెక్క ప్రకారం పగలు ఒంటిగంటని పదమూడుగంట అంటారు. పిడుక్కీ బిచ్చానికీ వొకటే మంత్రమూ యేమిటి" కనకం భర్తతో వాదించటం కష్టమనుకుందో యేమో గాని—

"అబ్బ నంపక పడుకోండి బాబూ... వచ్చే నిద్దర వస్తోంది" అన్నది ఆవలిస్తూ.

"ఆ! మరేమి... అప్పుడే రేపయితే ఇంకా నిద్దరపోవటం ఎందుకూ" సూటిగా ప్రశ్నించాడు కాంతారావు.

రేపటినిద్దర యీనాళ్ళే పోవటం కనకానికి విచిత్రంగానే తోచింది.

కనకానికి యిందులో గవ్వంత సత్యం స్ఫురించింది. అయినా ఆమె అంతరాంతరంలో కొంత సందేహం అట్టే వుండిపోయింది.

"సరే లెండి తెల్లవారగానే సూరమ్మత్తను కనుక్కుంటాను"... అన్నది. ఈ భేతాళ సమస్య మధ్యవర్తుల ద్వారా తేలటానికైతే అతను సుముఖుడే గాని ఆపని సూరమ్మగారిద్వారా జరిగితే అతనికి అన్యాయం జరగవచ్చునే అనుమానం వుండటంవల్ల యీ రాజీబేరానికి అతను ఒప్పుకోలేదు.

ఇంతలో జనతా ఎక్స్‌ప్రెస్ కూత వీనుల విందుగా వినిపించింది

"అదుగో అప్పుడే నాలుగయింది."

"నీళ్ళుపొయ్యి అంటించుకోండి" అన్నది నవ్వుతూ కనకం

కాంతారావు వళ్ళు భగభగ మండిపోయింది.

"ఇంకా సిగరెట్ నవ్వుల్లో గాలి కూడాను మన ప్రయోజకత్వానికి. నాకేం పోయి హోటల్లో తాగుతాను. నీ అవద నువ్వు పడు" అన్నాడు నిష్ఠూరంగా.

"మరి పాపాయి సంగతో" అని అర్ధోక్తిలో ఆగింది కనకం.

"హోటలునుండి తెప్పించుకు తిను" అన్నాడు మొహమాటం యిసుమంతా లేకుండా కాంతారావు.

కనకం కష్టసుఖాలు తెలిసినది అవటంవల్ల భర్త యింత నిక్కచ్చిగానూ కచ్చితంగానూ మాట్లాడటానికి కారణం ఏమిటా అని చింతించింది.

"మాయగారిదాన్ని యిట్టే చూస్తున్నాను. పోనీ పొద్దున్నే వాళ్ళ శంకరం చేత సరస్వతికి కబురు చేస్తాను."

"ఎవరికీ సరస్వతి కా... ఆ టక్కులాడి మన గుమ్మం తొక్కకేం. నువ్వు గాబట్టి సిగ్గూ ఎగ్గూ విడిచి నా గుమ్మం ఎక్కుతావు" అన్నాడు కాంతారావు.

సరస్వతి అచ్చంగా కనకానికి పినతల్లి కూతురే అవుతుంది. ఆమె భర్త పి. డబ్ల్యు. డి.లో సూపర్‌వైజరు చేస్తూవున్నాడు. సరస్వతి దృష్టిలో తన భర్త మహా వుద్యోగి అనీ తనేమో ఆయనగారి భాగ్యవతి అనీ అహంభావం వుంది. దానికి తగ్గట్టు ఆమెభర్త సర్వేశ్వరరావు కాంతారావు ఎదుటపడ్డా పరాఙ్ముఖుడై నడచిపోవటం

# ★ దైవోపహతుడు ★

కద్దు. అసలు అటువంటివాళ్ళని చూస్తే కాంతారావుకు తగని వళ్ళుమంట. తెలివితేటలలోనూ, సమయస్ఫూర్తిలోనూ తను ఎవ్వరికీ తీసికట్టు కాదు. పోగా ఎవరినీ క్షమా అని యాచించకుండా తన బతుకేమో తను బతుకుతున్నాడు. ఒక్క తన పైఅధికారులు తప్ప - తనను మరి యెవ్వరు నీచంగా చూచినా సహించలేడు ... సహించడు! అవకాశం లేక తను యింకా యిల్లా వున్నాడు గాని, ఆరోజే వస్తే తనూ తాశీల్దారు కావచ్చు. డిప్టీకలక్టరూ అవవచ్చు. ఉత్త బి. ఎ.లు పాసుఅయిన కలక్టర్లు ఎంతమంది లేరు. ఇంతోటి సూపరువైజరు చేస్తూ శ్రేష్ఠమైన గడ్డీకరిచి నాలుగుపరకలు కూడబెట్టిన కారణాన అతగాడికో అధికారిననే అహం వుండుగాక! ఆ సరస్వతికి తనపతి పెద్దపైయెత్తు మనిషిగా కనపడితే కనపడుగాక! అంతమాత్రాన యితరుల్ని అవమానం చేస్తామంటే యీరోజుల్లో ఎవరూరుకుంటారు? ఎందుకు వూరుకోవాలి?

"సరే.... మొన్న వాళ్ళయింట్లో అవుసరం వచ్చినప్పుడు నేను పోలేదా! అయిన వాళ్ళయిన తరువాత కాస్త ఆసరా అవటం ఎక్కడనా వుంది" అంది కనకం.

"ఇదుగో నేను చెప్పేది చెప్పాను... పరాభవం కలగాలంటే పోయి అడుగు" అన్నాడు కాంతారావు గంభీరంగా.

"ఇందులో పరాభవమేవుందీ - అయినా వాళ్ళసంగతీ తెలుస్తుంది - రాదేం, ఎందుకు రాదో చూస్తాను" అన్నది కనకం తీక్షణంగా.

కాంతారావు మరిమాట్లాడలేదు. అర్థం చేసుకోలేనివాళ్ళకి అనుభవమే అసలైన మందు అంటాడు, కాంతారావు. పోగా యీసారి యీ పరాభవం జరిగితేగాని యీమె వాళ్ళు పిలిచినప్పుడల్లా వాళ్ళ ఇంటికి వంటలక్కలా పోవటం మానదు. తను యెన్నిసార్లు ఆమెకు చెప్పాడు - అల్లా అడగ్గానే వెడితే ఎంత అలుసు అవుతామో తెలుసా అని. అయితే కనకం అనేదిగదా - "అది నా పిన్నమ్మ కూతురు. దానింటికి వెడితే తప్పేముందీ." అని.

"అమ్మా తలుపు తియ్యి" అనే కేకతో పాటు తలుపు తట్టిన చప్పుడు విని కనకం ఒక్క గంతునపోయి తలుపు తెరిచింది - తెరుస్తూనే అరిచింది.

"అదుగో మా అమ్మా నాన్నా వచ్చారండీ" అని -

"ఆ...మీ అమ్మా" అంటూనే వెంటనే పెదవి నొక్కుకున్నాడు కాంతారావు. ఆపైన సావిట్లోకి వచ్చి మామగారిని పలకరించాడు. "జనతాలో వచ్చారా" అని.

మామగారు బండీవాడినెత్తినుంచి ట్రంకు దింపుతూ అన్నారు -

"అవునోయ్ - ఖులాసాయేనా" అని.

ఈలోపలే కనకంవంక మూసి తల్లి మహాలక్ష్మి అన్నది -

"అమ్మాయికి నీళ్ళెప్పుడో" అని భర్తవంక చూస్తూ. వాకిట వున్నవాళ్ళతో మాట్లాడకూడదనే నియమంవుంది మహాలక్ష్మికి.

కనకంపని యిరకాటంలో పడ్డది. ఇవాళ్ళేనంటే కాంతారావు ఆగ్రహించవచ్చు. నిన్ననటానికా ఆత్మహత్య చేసుకోవటం అవుతుంది. అయినా అమ్మ వచ్చిందిగదా అనే ధీమాతో అన్నది-

"తెల్లవారుఝాము మూడింటికి - "

కాంతారావు యింతకీ యిప్పుడీవిషయం అంతగా పట్టించుకోలేదు. అత్తగారి రాకతో యీ సమస్యకు అంతం చిక్కింది.

ఒక్కక్షణం పూర్వం అతను నిరాశావాది. ఇప్పుడతను నిక్షేపంగా ఆశావాది. ఇప్పుడు కటికచీకటిలో దారితోచక దిసలు పడే నావికుడికి లైటుహౌసు దీపం కనపడ్డట్టు తనకు ఆశాజ్యోతి అత్తగారు అవుపడ్డది. అత్తగారి రాకను యిదివరలో ఎన్నడూ కాంతారావు యింతగా హర్షించలేదు. అయితే యిది కాకతాళీయమా, కాక పరాత్పరుడు అనేవాడు పైన ఒకడు వుండి యిల్లా తోలుబొమ్మలు ఆడిస్తాడా? సరిగ్గా సమయానికి కనకం వెలపల వున్నప్పుడు అతనికి కొంచెంగా భగవంతుడిమీద కూడా కోపం కలిగింది. ఇత్తరి అత్తగారు ఆదుకోవటంతో ఆ ఆగ్రహం తగ్గి భగవానుడు కేవలం కరుణాస్వరూపుడని భక్తపరమాణువులపాలిటి కల్పవృక్షమనిన్నీ; యీనాడు అత్తగారి రాకలో తనకు తెలియని భగవత్ప్రేరణ వుండి వుండాలి అనీ అనుకున్నాడు కాంతారావు.


**36** Persons are awarded prizes in our Competition No. 44. Full particulars are sent against 0—4—0 annas stamps.

## గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 628. పోటి నెం. 46

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ ప్రెసర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500 మూడవ బహుమతి మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

KEY S. NO. 44 121 TO 136 = 516

| | | | |
|---|---|---|---|
| 131 | 134 | 127 | 122 |
| 125 | 124 | 129 | 136 |
| 130 | 135 | 126 | 123 |
| 128 | 121 | 132 | 133 |


I hereby certify that the above is the solution in original deposited with us by Raising Competitions No. 44 on 8.7.55 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.

**ఆఖరు తేది 27-8-55 ఫలితములు 12-9-55**

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/; 14 ఎంట్రీలకు రు. 10/-.

530



పూర్తి చేయవలసిన విధానము :-ఈ చదరములో 125 నుండి 140 వరకు గల అంకెలు నిలువునా అయినూలలా అడ్డముగా ఎటు కూడినా 530 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకసారే వాడాలి. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తమ పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారము నకు జతపరుచు కూపనులో సొమ్ము పంపువారు తమ పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. "వసూలును బట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటిలో మేనేజరు తీర్మానము ఆఖరు, ఖచ్చితమైనది. 0-4-0 స్టాంపులు పంపినచో పోష్టులో ఫలితములలిస్టు పంపబడును. మా ప్రత్యేకరూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 46, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.

అవతల అత్తగారు ఎవర్నో అడుగుతూంది—

"ఇక్కడ మిషను ఆసుపత్రిలో ముసలి దొరసాని ఒకావిడ వుండాలి వున్నదో బదిలీ అయిపోయిందో." ఆ ప్రశ్నకు వచ్చిన జవాబు వినకుండానే కాంతారావు ముఖ ప్రక్షాళనార్థం అరుగెక్కాడు.

"అదేమిటి నాన్నా!..వుత్తరం పత్తరం రాయకుండా వచ్చారు."

"ఏవమ్మా రాయటానికి వ్యవధి వుంటేనా. పదండి పదండి అని వకటే గోల మీ అమ్మ..అదేనే వెనకటి రోగమే.. కడుపునొప్పి—యిప్పుడు తప్పితే మళ్ళీ నెలదాకా వీలుండదుగదా అని" అన్నాడు కనకం తండ్రి.

కనకం యీ మాటలు విని లోలోపలే కుంగిపోయింది. అమెది కొంకనానకుగదా అనే మొండిధైర్యంతో వ్యవహారం చెడి రాక పూర్వమే పసుపుతోవటం మేలు అనుకొన్నది ఆమె.

"అమ్మ వచ్చిందనేసరికి అల్లుడుగారికి యేనుగెక్కినంత పనైంది. ఇవాళ ఆయన గారికి యినస్పెక్షనట. నేను యిల్లా తగలడేసరికి జంబేలుపడిపోయారు. సరేగాని ముందు అమ్మని నీళ్ళపొయ్యి అంటించమనండి" అంది కనకం.

కాంతారావు నిత్యకృత్యాలు తీర్చుకొని దొడ్లోకి స్నాననిమిత్తం వచ్చేసరికి తెలతెలవారుతూంది. అల్లుడికి నీళ్ళతోడి మహాలక్ష్మమ్మ మినపపప్పు కడిగి పొట్టుతీసేస్తూంది. కనకమ్మ దొడ్లో నూరు కింద కూర్చుని తల్లికి అవసరమయిన సహకారం, అల్లంతదూరాన నిలబడి చేస్తూనే వుందిగాని ఆమెగారు వాకిట వున్న వాళ్ళతో మాట్లాడని కారణాన కనకమ్మ భర్త నుద్దేశించి అన్నది—

"ఏమండోయ్ పాత్రం పడమటింటిలో వుంది. అమ్మని తెచ్చుకోమనండి"

కాంతారావు మొహాన సబ్బునురగ వదిలించుకొని అటుపక్కగా చూశాడు. అత్తగారు మినపపప్పు చూరుబుట్టలో పోసి వంటగదిలోకి పాత్రం నిమిత్తం పోతూవుంది.

"సరి...యీ తద్దినం కూడా దేనికి. వుప్మా చాలన్నాగా?" అని అడిగాడు కాంతారావు.

అందుకు జవాబుగా కనకమ్మ నవ్వింది. ఆపైన అన్నది—

"వెధవ ఉప్మా తగని వేడండీ .... నాలుగు యిడ్లెన్ను తిన్నారా దండీగా వుండగలదు."

తనపై భార్యకు వున్న అభిమానానికి కాంతారావుకు తగని సంతోషం కలిగింది. తను అనవసరంగా కోపపడ్డాడుగాని భార్యకీ, జరిగిన అఘాయిత్యానికీ జత కూర్చటం శుద్ధ అవివేకం. తన సుఖంకోసం కనకం మనస్సులో ఎంత కోరుకొంటూ వుందో యిందుమూలంగా తనకు తెలిసింది.

అటువంటి యిల్లాలిని తను యితఃపూర్వం ఆగ్రహావేశంలో అనేకమాటలు అన్నాడు. ఆవేశంలో తను అల్లా అన్నాడుగాని నిజానికి భారతస్త్రీల యీడేర్పు, పతిభక్తిమీద తనకు యెంతో అభిమానం వున్నది. "క్షమయా ధరిత్రీ" అనేవాక్కు ఏ కవి వాక్కో చెప్పాడోగాని అందులో ఆవగింజంతైనా అసత్యంలేదు. వాస్తవానికి స్త్రీ తన సంతోషాన్నీ సుఖాన్నీ చివరికి తన సర్వస్వాన్నీ యిటు కట్టుకున్న భర్తకూ అటు కన్న కనూ





పెర్టుసిన్ "టెష్నర్"

అరవై సంవత్సరములపైనుంచి అన్ని విధములయిన దగ్గులతో, కోరింత దగ్గుతోసహా, బాధపడుచున్నవారికి, పెర్టుసిన్ త్వరితముగాను, క్షేమముగాను స్వస్థత చేకూర్చినది. పెర్టుసిన్ కొనుడు!

infa

అందరు కెమిస్టుల వద్దను లభించును

ఎటెపా లిమిటెడ్, షాన్ లీచ్‌టెన్‌స్టెయిన్, స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెరిటరీ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము, యిండియాలో ఇన్‌ఫా లిమిటెడ్, పోస్టు ఆఫీసు బాక్సు నెం. 1041, బొంబాయి-1 వారిచే తయారయినది.

ILY-7 TEL

# ★ దైవోపహతుడు ★

షసికి అర్పణచేసే త్యాగమూర్తి.

కాంతారావు స్నానం పూర్తిచేసుకొని సావిట్లోకి పోయి మావగారితో ముచ్చట లాడుతూ కూర్చున్నాడు. ఇంతలోనే పడి పోయినట్లుగాకనకమ్మ దగ్గరికి వచ్చిఅన్నది.

"నాన్నా...అమ్మని వాళ్ళే తీసుకు వెళ్ళమాపు...ఆస్పత్రిలో."

ఆయన అల్లుడితో మాట్లాడుతూవున్న వర్తమాన రాజకీయాలు నిలుపుదలచేసి -

"ఏవీ...మీ అమ్మకు మళ్ళీ నొప్పి వచ్చిందా" అన్నాడు.

అవునన్నట్లుగా తల వూపింది కనకం. మహాలక్ష్మమ్మగారు కడుపులో శూలతో చాలరోజులుగా బాధపడుతూవుంది.

డాక్టర్లు పరీక్ష చేయాలంటే వెలపటవుంటే సమయం మంచిదని చెప్పటంవల్ల ఆమె గారిని వెంటపెట్టుకొని మిషన్ ఆస్పత్రిలో చూపించేనిమిత్తం తీసుకువచ్చాడు.

కాంతారావు చింతాదృష్టులతో కనకం వేపు చూశాడు. ఈసారి కాంతారావుకు అత్తగారిమీదకాకుండా నదనదీద్వీపవనాన్వితమైన ఆంధ్రరాజ్యంలోవున్న ఆడవాళ్ళందరిమీదా కోపమేకాకుండా సహ్యం కాని అసహ్యంకూడా కలిగింది. భార్య కనకమ్మను కొంబట్టి హోటలునుంచి తెప్పించుకోమని గదమాయించాడు. ఇప్పుడు ఒకరికి యిద్దరవటంతో అసలువ్యవహారం ఎదురు తిరిగింది. ఇటుచూస్తే అప్పుడే ఆరుదాటి అరగంట అయింది.

కొంతుడు కాంతారావు యీవిధంగా దిగ్భ్రాంతుడై వుండటం గమనించి కనకం తండ్రితో అన్నది -

"నాన్నా అటుపోయి రుబ్బురోలుమీద పీట బోర్లించిరండి. ఇంతలో నేను పోయి వాళ్ళ శంకరంచేతన్నా సరస్వతికి ఖబురు చేస్తానూ - ?

"మీ మంగపిన్ని కూతురికా-" అంటూనే తండ్రి దగ్గుకుంటూ లోపలికి పోయాడు.

శంకరంకు అర్ధణాడబ్బులు యిస్తానని కనకం ఆశ చూపినా వాడు లంచాలకు ఆశించే రకం కాకపోవటంవల్లనో మరెందుచేతనోగాని కాంతారావు బాబయ్య వాహనం — సైకిలు, యిస్తేగాని కదలనని సాత్యాగ్రహం చేసుకు కూర్చోవటంవల్ల భార్యగారి బలవంతంపైన కాంతారావు తన సైకిలు శంకరంగాడి హస్తార్పణంచేసి పూరుకున్నాడు.

శంకరానికి అయిదు నిముషాలు పైగా తరిఫీదు యిచ్చింది కనకం — ఏవిధంగా సరస్వతితో ప్రస్తావించవలసినదీన్నీ.

"శంకరం...ఒరే మా నాయనగాదూ - యిదుగో మీ పెద్దమ్మ కూడా వచ్చిందనీ, ఆవిడా వాకిట వుందనీ చెప్పు .. పెద్దమ్మకి కడుపులో నొప్పిటా పైగా నిన్ను చూడా లని వుందిటా అని చెప్పు."

కనీసం తనమీదగల అనురాగంవల్ల కాక పోతేమానె, పెద్దమ్మఎదుట యిల్లా ప్రవర్తించటం మంచిదికాదనే వుద్దేశంతో నైనా సరస్వతి వస్తుందని కనకం వూహ. అసలు యిప్పుడు ఎవరో ఒకరు చేతికి ఆసరా అవటం అవసరంగాని ఆవిడ అందని మ్రాని పండని అనుకుంటే పనులెల్లా అవుతాయి.

"ఇన్ని మాటలు చెప్పాలా అత్తా... క్షణంలో రానూ...." అంటూ కాలవిలంబనం సహించలేని శంకరం అట్టే సైకిలు ఎక్కి యిట్టే మాయమైపోయాడు.

కనకానికి క్షణం ఓ యుగంలా వుంది. ఇంట్లో సద్దుకువచ్చేవాళ్ళు లేకపోయే సరికీ యిల్లంతా లంకలాగు తయారు అయింది. ఎక్కడి పనులు అక్కడ పడి మూలుగుతున్నాయి. పాచిమనిషికి అంటగిన్నెలు వేసుకోవటం మొదలుగాగల చిల్లరపనులన్నీ కాంతారావు భుజస్కంధాలమీద పడ్డాయి. అతనేమో మహా విసువుగా వున్నాడు. తండ్రిగారు ఓ పక్క కుర్చీలో కూర్చుని తగని ఆయాసపడిపోతున్నాడు. అసలే ఆయనకు వుబ్బసం వుంది. ఆపైన పది దాటితే ఆగలేడు ఆయన. ఇటు చూస్తే తల్లి ముట్టుగదిలో పడుకుని మూలుగుతూవుంది. తెరలు తెరలుగా నొప్పి పుట్టుకువచ్చి ఆమేమో మెలితిరిగిపోతూవుంది. బంగారం లాంటి సంసారం క్షణంలో నరకకూపం అయింది.

కాంతారావు సిగరెట్లు తగలేస్తూ కాలు గాలిన పిల్లిలా తిరుగుతున్నాడు — చూపులన్నీ గడియారంమీదే పెట్టుకొని. క్షణ క్షణానికి అతని మనస్సులో ఆరాటం అధికమవుతూంది. ఇంట్లో వక్క కనకమే వున్నట్లయితే అతను విదలించుకు బయటపడేవాడు. ఒకపక్క అత్తగారి మూలుగులూ మావగారి దగ్గూ అతని కాళ్ళకి బందాలు వేసి మనస్సును బాధిస్తూ వున్నాయి. అసలు యిటువంటివి ఎందుకు జరుగుతాయీ ? చివరికి తనబోటి ఒకళ్ళ కోటి కొంటే లేని తాలూకా ఆఫీసు గుమాస్తాలమీద భగవంతుడు ఆగ్రహపడటం ఆయనగారు కారణం లేని వైరం పూనటమేగదా. తన పిచ్చగాని ప్రతిపనికీ దేవుడితో ముడిపెట్టట మేమిటి. అదీగాక ఆ దేముడికి యీ ఎల్లా యీ పుల్లాయిగాళ్ల దిన జీవితంలో పానకంలో పుడకలా ప్రత్యక్షమవటమనే తెగులు వుంటుందా. అది అల్లా జరగాల్సి వచ్చి జరిగింది. ముందు ఏది ఎల్లా జరగాలో అల్లా జరుగుతుంది. అందుకు తన బుజ్జ బద్దలు కొట్టుకొని లాభం లేదు.

తను యీరోజు ఆఫీసుకు ఆలస్యంగా వెళ్లటంలో యేమీ అర్థం వుండదు. అదీగాక తను ఎదురుచూస్తున్న అవకాశం చేజేతులా జారవిడుచుకున్నట్టు అవుతుంది. ఇహా తన జీవితమంతా యిలాగే గడపాల్సిరావచ్చు. ఒక్కరోజు - యీ రోజు తన యీ ఆలస్యం...యిందులో బుద్ధిపూర్వకమైన లోపం లేకపోతేనేమీ - తన జీవిత మహోదయానికి వెంటనే రాహువులాగా అడ్డుపడవచ్చు. పోనీ విదిలించుకు లేచిపోదామా అంటే వెధవ అభిమానమూ, గౌరవమూ అడ్డుతగులుతున్నాయి. ఒక్కొక్కప్పుడు మొండిధైర్యంతో లోకులకు జడవకుండా వ్యవహరిస్తేనేగాని ఫాయిదావుండనప్పుడు, తగలడ్డ సంస్కరణ అడ్డుతగిలి బాధిస్తుంది.. అయినా వాళ్లు ఏమనుకుంటారూ... మన మానానికి మనల్ని కృష్టంలో దిగమని వదిలేసి తను దులుపుకు లేచిపోయాడూ అంటారు. అంతేగాని తను పడేతిప్పలు వాళ్ళకేమి తెలుస్తుంది. తను యిప్పుడు యేమి చెయ్యాలీ ఏది వదులుకోవాలీ...

కింకర్తవ్యతామూఢుడై కాంతారావు యేమి చేయాలో తేల్చుకోకముందే శంకరం తిరిగి వచ్చాడు.

"ఏవన్నది...సరస్వతి...వస్తానన్నదా!"


మహిళామణులకు మహత్తర సేవ

అర్ధశతాబ్దికి పైగా చేయబడుచున్న అమూల్య ఔషధము




ప్రసిద్ధ గర్భాశయ రోగ నివారిణి

అన్ని మందుల షాపులలో దొరుకును

కేసరి కుటీరం లిమిటెడ్

మద్రాసు-14

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు:

శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు

బెజవాడ. సికింద్రాబాదు.

అని ఆత్రంతో అడిగింది కనకం. శంకరం చొక్కా గుండీలు వదులుచేసుకుంటూ అన్నాడు.

"అసలు ఆవిడ కనపడనేలేదు. వాళ్ళ పెద్దమ్మాయి వొచ్చి...మరేమోనటా-వాళ్ళమ్మకి జెరం వచ్చిందనీ ... వాళ్ళ నాన్న కేంపుకు వెళ్ళారనీ చెప్పింది."

కనకం ఎంతో చిన్నబుచ్చుకొంది. కాంతారావు తలయెత్తి కనకంవంక చూసి నిర్వికారంగా అన్నీ వదిలేసిన సన్యాసి పుంగవునిలాగు కూర్చుండిపోయాడు.

"ఆ....జ్వరం లేదు నాతలకాయా లేదు.... నిన్న నేగదా పిడిరాయిలాగా వరలక్ష్మమ్మ యింటికి పేరంటానికి వచ్చింది. ఎగ్గొట్టటానికి యిదో పన్నాగం" అన్నది కనకం.

మరో పరిస్థితుల్లో అయితే ఆమెని తనివితీరా వేళాకోళం చేసివుండేవాడు అతను. అతనిలో యీ సమయంలో ఆశక్తి క్షీణించిపోయింది.

కాంతారావు బుఱ్ఱ వేడెక్కిపోతూ వుంది. మనిషి పరిస్థితులకి ఎంతవరకూ లొంగిపోవచ్చునో అతను అంతవరకూ లొంగిపోయాడు. ఒకస్థితికి వచ్చేసరికి ఎంతటి సహృదయుడైనా హద్దుమీరితే ఎదురు తిరుగుతాడు...చివరికి దేవుడికైనా సరే. అంతదాకా దేనికి, అన్నిమార్గాలూ దుర్గమం కాగానే భయపడి పరుగెత్తే పిల్లి, తరుముతున్న కుక్కమీదికే లంఘించటమూ ఆశునకము వెనకకి తిరిగిపలాయనం చేయటమూ జరిగేవిషయమే కదా. సహనశక్తికికూడా ఓమితి వుంది. ఆ పరిమితి దాటితే పిరికిపంద లాంటి ధైర్యసుడు యీ విశ్వంలో వుండడు. అదేవిధంగా అలుగుటయే ఎరుంగని మహామహితాత్ముడు కాంతారావే కోపగించాడు ఆనాడు. కాంతారావు యింత కోపగించుకోవటమూ ఎవరిమీదా అంటే, అది నిర్ణయించి చెప్పటం చిక్కే. ఇవిఅన్నీ యిల్లా కూడిరావటానికి కారణభూతు లెవ్వరో, ఏ అదృశ్యశక్తి తన్నిల్లా పరీక్ష చేస్తూ వుందో నిజానికి అతనికి అర్థం కాలేదు. అందువల్ల కాంతారావు యీ పరిస్థితుల్ని మొండి ధైర్యంతో చెండుకురావాలీ అనుకున్నాడు.

సిజరు సిగరెట్టుపెట్టీ, అగ్గిపెట్టా జేబులో సర్దుకొని కాంతారావు లేచాడు.

"ఏమండీ వంటమనిషన్నా దొరికినా బావుండును" అన్నది కనకం బయటికి పోబోతూవున్న పెనిమిటిని చూసి.

కాంతారావు కనకంవంక కోపంతో చూసి బయటికి నడిచాడు.

నడివీధిలో నిలబడి కాంతారావు ఒక్కక్షణంలో యేమి చేయాలో నిశ్చయించుకొని గబగబా కొత్తపేటవేపుకి నడిచాడు. తెలిసినవాళ్లని వాకబు చెయ్యగా బస్సుస్టాండుకి దక్షిణపుదిశలో ఓ పెద్ద మఱ్ఱివృక్షంవుందనీ, ఆ వృక్షరాజాన్ని ఆనుకొని ఓ గొందివుందనీ ఆ గొందిలోకి పోయినట్లయితే ఎడమపక్క అయిదోగృహంలో మంగమ్మ అనే వో ఆవిడ వంటపనులమీద రావటంకద్దు అనీ సమాచారం దొరికింది. రాక్షసుడి ఆయువుపట్టు కనుక్కునే నిమిత్తం కారడవులబడిపోయే రాజకుమారుడిలా కాంతారావు ఆ మఱ్ఱిచెట్టును వెదుక్కుంటూపోయి తదనంతరం పేదరాశి పెద్దమ్మవలె ఆ పూరికొంపలో నివసించే - మంగమ్మగారిని కలుసుకున్నాడు. ఆమె కాంతారావువంక పరీక్షగా చూసి "ఏమిపని నాయనా" అని అడిగింది.

కాంతారావు గుమాస్తాగా చెయ్యి తిరిగినవాడు అవచ్చుగాక కాని యిటువంటి వ్యవహారాలు నిపుణతతో సరిదిద్దుకురావటం అతనికి బొత్తిగా తెలియదు. ఏ మాట ఎప్పుడు చెప్పతగినదో, ఏ విషయం గోప్యంగా దాచుకోతగినదో ఆ సత్యసంధుడు కాంతారావుకు తెలియదు. పెద్దమ్మగారియొక్క మాటలతీపీ రూపురేఖావిలాసాదులూ చూడగానే అతనికి చచ్చిన ముసలమ్మ బతికి ఎదుట ప్రత్యక్షమయినట్లుగా అనిపించింది. సదరు పరిస్థితుల్లో తనకు సంభవించిన, సంభవింపనున్న యిక్కట్టుగములు తుములుతుములుగా ఎల్లా మీదపడుతున్నదీ వాటితాకిడికి తట్టుకోలేక యీ మంగమ్మగారనే మేరుపర్వతాన్ని ఆశ్రయించను వచ్చాడో చెప్పుకొని అన్నాడు:

"పిన్నిగారూ ... మీకు తప్పదు. కష్టసుఖాలు తెలిసినవారని మిమ్మల్ని యింతగా బతిమాలుకుంటున్నాను."

మంగమ్మగారు పిండారబోసినట్లుగా నవ్వింది. తల పంకించింది. జుట్టు ముడి వేసుకుంది. ఆపైన కాంతారావువంక చింతాద్రుక్కులు పరిపింది.

"అయ్యో బాబూ వక్కక్షణం క్రిందరాలేకపోయావా. ఇప్పుడే మరొకరికి వప్పుకొని రెండురూపాయలు బయానాకూడా పుచ్చుకున్నాను" అన్నది కోరినంతవిచారం మొహంమీదకి తెచ్చుకొని.

కాంతారావు ఖిన్నుడైపోయాడు పోనీ యీవిడ గాకపోతే యీవిడతలలో జేజెమ్మ యింకోకోతి దొరకదా అనుకునేవ్యూరుకొదిది. వెనవ్వూరు పూర్తిగా బస్తీకాదు పల్లెకాదు. ఏవయినాసరే యీవిడగార్ని తన తెలివితేటలవల్ల తప్పించి తీసుకుపోవటమే దిక్కు అనే నిర్ణయానికి వచ్చాడు కాంతారావు.

"మీ రంగాలంటే ఎల్లా మంగమ్మగారూ- అవసరం కాబట్టి యింతగా అడుగుతున్నాను. పైగా యిది నాలుగురోజుల బేరమాయెను. మీరుకూడా ఆలోచించుకోండి" అన్నాడు అతను.

"మాటఅన్న తరవాత తప్పటం యెల్లాగా అని నాబాధ. - అమ్మ మంగమ్మతల్లీ యీ కార్యం నీ చేతిమీదుగా అవాలీ అని ఆ ప్లీడరుగారు ఒకటే గోలెట్టి పోయారు. అయిదురూపాయలూ యిప్పుడే పుచ్చుకోమంటే.....అహా మీదగ్గర ఎక్కడికి పోతుందీ రొండూ యివ్వండి యిప్పటికని పుచ్చుకున్నాను" అంటూనే రొండినున్న రొండు రూపాయలూ చూపించి అన్నది మంగమ్మ.

"ఈతద్దినం ఎల్లా తప్పుకునేది నాయనా"

కాంతారావుకు వీలు చిక్కింది యీ సమయంలోనే. తన్ను మంగమ్మగారు సలహాయే అడగాలిగాని అందుకు ఆమెకు అంగీకారమయ్యే ప్రతిపాదన చూపటానికి తను సిద్ధపడేవచ్చాడు. అయినదేదో అవనే అయిందని పైపాట పాడి అన్నాడు—

"ఇదుగో పిన్నిగారూ! మూడు రోజులకీ యిరవై యిస్తాను కాదనక బయలుదేరండి. ఊఁ....ఇంకా సంకోచం దేనికి-" అంటూనే ఆవిడను మాట్లాడనివ్వకుండా

"ఇహ నాకు సమయంలేదు. మీకు యిదే చెప్పటం" అంటూనే అయిదు రూపాయల కాగితం ఆవిడముందుకు విసిరి అన్నాడు. "పాత పేటలోనే మా యిల్లు. కాంతారావుగారి యిల్లంటే ఎవరన్నా చెప్తారు."

మంగమ్మ మెత్తపడింది. ఎదురుగా ధనం చిందులు తొక్కుతూవుంటే ఎవరు వదిలిపెట్టగలరు మూస్తూ చూస్తూ.

"చూడు నాయనా. నువ్వేమో యింత ప్రాధేయపడుతున్నావు. ఆ ప్లీడరుగారితో ఏమి చెప్పేదా అని నాబాధ" అన్నది ఆమె. కాంతారావు నవ్వి సలహా ఇచ్చాడు!

"వెలపట [illegible]ండీ...మూడు రోజులదాకా మరి మాట్లాడించరూ" అని అంటూనే ఇంటిమొహం పట్టాడు. కాంతా



# బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మానువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము విచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0; 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar (H Bagh).




# ★ దైవోపహతుడు ★

రావు చేసిన చేరం కనకానికి అసలు నచ్చ లేదు సరిగదా సరిపెట్టుకోక అన్నది—

"తగలబెట్టే వుంది. మూకునాళ్ల ముచ్చటకే యిరవై రూపాయలా."

కాంతారావుకు అరికాలిమంట నెత్తికెక్కింది. ఎదురుగా మావగారు వున్నారని కూడా ఆలోచించకుండా—

"చేసినదానికి వంకలు పెట్టటానికిఅయితే ప్రయోజకత్వం వెలగబెడతావు—ఆపకాస నోరు మూసుకో" అన్నాడు.

కాంతారావుతత్వం తెలిసిన కనకంమాట్లాడక వూరుకుంది. మరో అరగంటలో మంగమ్మగారు గంగమ్మలా దిగింది. క్షణంలో ఆవిడ వంటయిల్లంతా ఆక్రమించుకుంది. ఆతరవాత కనకందగ్గిరకి వచ్చి:

"ఏవమ్మా కోడలా - యిద్దెన్ను యిప్పుడెక్కడ అవుతాయి. మధ్యాన్నానికి రొట్టెలు కాలుస్తాను" అన్నది లొట్టలు మింగుతూ.

అప్పటికే తొమ్మిదికావటంవల్ల కనకం అంది.

"ముందు త్వరగా వంట తెముల్చండి. ఆ తరవాత. సంగతి ఆలోచిద్దాము."

అయిదునిముషాల్లో స్నానం ముగించింది మంగమ్మ. మరోపది నిముషాల్లో పొయ్యి రెండుకుంపట్లూ రాజేసింది. ఆపైన నాలుగు చేతులు కలదానిలా చకచకా పని ముగించుకువచ్చి పదిగంటల పదిహేనునిముషాలకల్లా వండి వార్చియటమే కాకుండా కాంతారావుకూ బంధు సంతోషానికి నవ గాయలతోటి అన్నం పెట్టేసి అన్నది—

"ఇదో లెక్కా నాయనా... పెళ్ళిళ్ళల్లో గుండిగలు తిప్పేస్తుంటే మారాజు చచ్చి స్వర్గానవున్నాడు వియ్యన్న కలకటేరు...

"అమ్మా మంగమ్మతల్లి నాఅమ్మ జ్ఞాపకం వచ్చిందమ్మా అనేవాడు."

కాంతారావునామ గారుమాత్రం నవ్వి అన్నాడు:

"అహ ... ఎందుకు రాదూ... ఆవిడా వంటలేచేసి కొడుక్కు చదువు చెప్పించిందట."

భోజనం పూర్తి చేసుకొని సైకిలు ఎక్కి పదిబారలు పోగానే వాహనం ఎందువల్లనో అనువుగా లేకపోవటం గుర్తించాడు కాంతారావు. దిగుతూనే చూచాడుగదా వెనక చక్రంలో గాలేలేదు. శంకరం గారు దీనితో ఏవి ఫీట్సు చేశాడో గాని యిదీ అవసరానికి ఎదురుతిరిగింది. సైకిలు పక్కనే వున్న సైకిలుషాపులో యిచ్చేసి మరో అరణాలు దండగ పెట్టుకొని బాడుగ బండీ అధిరోహించి తాలుకా ఆఫీసు దిక్కుగా పయనమయ్యాడు కాంతారావు.

కాంతారావు ఆఫీసుకు చేరుకునేసరికి పదకొండుకి పదినిముషాలువుంది. సమయానికి చేరుకున్నానుగదా అని కాంతారావు మొహం విప్పారింది. A4 అప్పారావును చూసి అడిగాడు:

"దొరగారు ఎన్నింటికి వస్తారుట"అని.

అప్పారావు అతనివంక ఆశ్చర్యంగా చూసి అన్నాడు.

"అరె నీకు తెలియనే లేదన్నమాట ప్రోగ్రాం వచ్చేనెలకి మార్చుకున్నారు."

"అశ్శెం" అన్నాడు కాంతారావు సగం చచ్చిపోయి.

"ఏమోటు యీనెలలో వీలుకాలేదుట."

కాంతారావు దీర్ఘనిశ్వాసం అర్థం అప్పారావుకు తెలియలా. దానిలోని అంతరార్థం తృప్తో అసంతృప్తో కాంతారావే చెప్పాలి. సాయంత్రం ఆరుదాటిన తిరువాత యింటికి చేరుకున్న కాంతారావుతో చెప్పింది కనకం.

"అదుగో అగడిలో వంటికంచంలో రొట్టెలు వున్నాయి. ఫ్లాస్కులో కాఫీ వుంది." అని.

కాంతారావు తెచ్చుకున్న రొట్టి ముక్కలు చూసి అన్నది—


"అసి దీని జిమ్మడా... మాడుచెక్కలు మిగిల్చి మంచివి కొసిని మూట కట్టుకుపోయింది."

ఆతరువాత కనకం తీరిగ్గా వంటలక్క మంగమ్మ చేసిన విధ్వంసం కథగా చెప్ప అన్నది.

"మధ్యాన్నం 12 గంటలకి తలంటుయేవిటంట దీని శ్రాద్ధం. వున్న శేరు కుంకుళ్లూ రుద్ది తగలేసింది. తను తీసుకుపోయిన రొట్టెలు నేతితోనే తగలేసుకున్నట్టుంది. నాకేమో అనుమానంగా వుంది."

కాంతారావు వంటయింటిలోకి పోయి చూచాడుగదా - అక్కడేముందీ, నేతితెప్పాలా ఖాళీ అయివుంది. నువ్వులనూనె ముందులోకికూడా మిగలనేలేదు. స్నానాల గదినిండా కుంకుళ్లు పొరాడుతున్నాయి. తను మొన్ననే కొన్న అరవీశెడు పంచదారా పౌనుకాఫీపొడీ అసలు కనపడనేలేదు. ఈ మహానరకం చూడలేక కాంతారావు త్వరలోనే బయటపడ్డాడు.

(49-వ పేజీ చూడండి)



మో కాళ్ళ మీద పడిపోయింది. రక్తం ప్రవాహంలా కారుతోంది. అతిథులు, సేవకులు దుఃఖించారు. కాని "అసూయా" భూతం, ఆలబ్ ఈ పనిని తెలివిగా నెరవేర్చినందుకు సంతోషించింది. యజమాని మొహం కాలమేఘంలా నల్లబడింది. కండ్లు చిట్లించి తల వంచుకుని వున్నాడు. కాని ఒక మాట కూడా అనలేదు.

అతిథులు, సేవకులు నిశ్శబ్దంగా వున్నారు. ఏం జరుగుతుందోనని ఆందోళన పడుతున్నారు. కాసేపు అలా వున్న తరువాత యజమాని, బరువంతా దించేసినట్లు, ఒక విదిలింపుతో తల పైకెత్తేడు. ఆకాశంవైపు తదేకంగా కాసేపుచూశాడు. అంతలోనే ప్రశాంతమైన ముఖంతో ఆలబ్ వైపు చూస్తూ "ఓ ఆలబ్! నీ దేవుడు నాకు కోపము తెప్పించడానికి ప్రయత్నించాడు. కాని నా దేవుడు నీ దేవుడికన్న బలమైనవాడు. నాకు నీ పైన కోపము రాలేదు. కాని నీ దేవుడికి కోపము వచ్చేట్లు చేస్తాను. నేను నిన్ను శిక్షిస్తానని భయపడుతున్నావు. నీవు స్వేచ్ఛకోసం తహతహ లాడుతున్నావు. సరే ఆలబ్! నేను నిన్ను శిక్షింపను. నా అతిథుల ముందుండి చెపుతున్నాను: ఇకనుండి నీవు స్వేచ్ఛగా నీ యిష్టమున్న చోటికి పోవచ్చు. నీ పండుగ దుస్తులు కూడ నీవే తీసుకుపోవచ్చు" అని చెప్పి అతిథులతో సహా యింటికి మరలిపోయాడు.

కాని ఆ "అసూయా" భూతం, తన పరాజయానికి, పళ్లు కొరుక్కుంటూ చెట్టుమీదినుండి దొర్లి భూగర్భంలో క్రుంగిపోయింది.

★


# కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

రెండు భాగములు

ఒక్కొక్క భాగం

వెల రూ. 3-8-0

పోసుఖర్చు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల,

మద్రాసు-1


## దైవోపహతుడు

(12-వ పేజీ తరువాయి)

"దొంగ...అన్నీ మూటకట్టుకు ఎత్తుకు పోయింది. వుండు దీనికి బుద్ధిచెప్పి వస్తాను" అంటూనే వారించే కనకమ్మ మాటలు వినకుండానే తుఫానులా బయటపడ్డాడు రావు.

ఆ విసురువిసురు మంగమ్మగడప తొక్కేదాకా తగ్గనే లేదు. తాళం వేసివున్న తలుపు చూసిన తరవాతే కాంతారావు నిలబడిపోవటం జరిగింది.

ఆ పక్కింటివారిని వాకబు చేశాడు కాంతారావు.

"ఎవరింట్లోనో పెళ్ళిట......అందుకని ౨ గంటల కారుకే తిరువూరు వెళ్ళింది" అని చెప్పారు వారు.

నిర్ఘాంతపోయిన కాంతారావు అయిదు సెకన్ల కాలం అలాగే నిలబడిపోయి ఆతరువాత కాళ్ళీడుచుకుంటూ యింటి వేపు బయలు దేరాడు. ★

## స్వీకారం

**పుల్లాభొట్ల కథలు:**—రచయిత: పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు; వెల 1-2-0. ప్రచురణ: యశోధర ప్రచురణ; ప్రతులకు: శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, హనుమకొండ, వరంగల్.

**కథావాహిని 8:**—రచయిత: పోలవరపు శ్రీహరిరావు; వెల: 1-0-0; ప్రచురణ: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

**కథావాహిని 9:**—రచయిత: శారద; వెల 1-0-0; ప్రచురణ: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

**బాలచంద్రుడు:**—వీరగాథ పద్య కావ్యము; కర్త జగన్నాథం సుబ్రహ్మణ్యము; వెల 0-8-0; ప్రతులకు జె. సుబ్రహ్మణ్యం, నం-24, అగ్రహారం వీథి, పెరియకువ్వం తిరువెళ్ళూరు.

**ఆర్థికవ్యవస్థ - రాజకీయాలు:**—రచన అశోక మెహతా; అనువాదం యర్రమిల్లి నరసింహారావు; వెల 1-0-0; ప్రచురణ: రవీంద్ర పబ్లిషింగ్ హౌస్, తణుకు, ప. గో. జిల్లా.

**నక్షత్రములు:**—గ్రంథకర్త: గొబ్బూరి వేంకటానంద రాఘవరావు; వెల 2-8-0; ప్రతులకు సెక్రటరీ ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ పాలక సంఘము, కొవ్వూరు, ప.గో.జిల్లా.

**ఒకే కథ అనేక రకాలు:**—కథా సాహిత్యానికి పాఠ్యగ్రంథము; కర్త పోలవరపు శ్రీహరిరావు; వెల 1-8-0; ప్రచురణ బిజిలీ పబ్లికేషన్స్, విజయవాడ.


శ్రీమదాంధ్ర


మహాభారతము

ఉద్యోగపర్వము

వెల రూ. 1-0-0

ఆంధ్ర గ్రంథమాల,

మదరాసు-1




పట్టునూలు, అల్లిక నూలుతో తయారగు మీవస్తువుల మెత్తగాను, గట్టిగాను వుండవలెనంటే 'టవర్ మార్క్' ఉత్తమశ్రేణి నూలు చాల ఉపయుక్తమైనదని నిర్ణయింపబడినది. ఇది కడ్డీలుగాను, పిడులుగాను లభించును.

జె. కె. కాటన్ మాన్యుఫాక్చరర్స్, లి.
కమలాటవర్ కాన్పూర్.